క్లుప్తంగా

నేడు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

వలేటివారిపాలెం: మండలంలోని నేకూనాం పురం సచివాలయంలో మంగళవారం వైఎస్సార్ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఫీక్ అహ్మద్ తెలిపారు. నేకూనాంపుర సచివాలయం పరిధిలోని శింగమనేనిపల్లి పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, వైద్యులు పాల్గొనాలన్నారు.

నేడు తూమాడులో ఆరోగ్య సురక్ష శిబిరం

జరుగుమల్లి: మండలంలోని తూమాడు సచివాలయ పరిధిలో మంగళవారం ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. స్పెషలిస్ట్ వైద్యులు కావ్యశ్రీ, కె.కావ్య, కుమార్ వర్మ వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. వృద్ధులకు నేత్ర పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేస్తారని తెలిపారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.1.40 లక్షలు

సీఎస్‌పురం(పామూరు): నారాయణస్వామి ఆలయ ఆదివారం ఆదాయం రూ.1,39,805 వచ్చినట్లు వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహ బాబు, కొమ్మినేని వెంకట్రావు తెలిపారు. స్వామి టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.52,260, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.32,615, అన్నదానం పథకానికి విరాళాలుగా రూ.54,930 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

ఉత్తమ సూపర్‌వైజర్‌గా శ్రీనివాసరావు



అవార్డు అందుకుంటున్న శ్రీనివాసరావు

కందుకూరు రూరల్: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఉత్తమ సూపర్‌వైజర్‌గా మాచవరం పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కే.ఖాదర్‌వలీ చేతుల మీదుగా ఆదివారం అవార్డు అందుకున్నారు. శ్రీనివాసరావును సిబ్బంది అభినందించారు.

రేషన్ షాపుల తనిఖీ

కనిగిరి రూరల్: పట్టణంలోని పలు రేషన్ షాపులను ఆర్డీఓ పాలవర్తి జాన్ ఇర్వీన్ సోమవారం తనిఖీ చేశారు. మొబైల్ రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు అందచేస్తున్న రేషన్ సరుకులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్డుదారునికి ప్రభుత్వం అందించే అన్ని రకాల సరుకులు అందచేయాలన్నారు. షాపుల్లోని స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు రమేష్, రజని, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

స్వర్గధామం అభివృద్ధికి విరాళం



చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డిని సన్మానిస్తున్న కమిటీ నాయకులు

కనిగిరి రూరల్: పట్టణంలోని స్వర్గధామం (హిందు స్మశాన వాటిక) అభివృద్ధి పనులకు రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చింతలచెరువు సత్యన్నారాయణ రెడ్డి సోమవారం రూ.5లక్షల విరాళం అందచేశారు. ఈ సందర్భంగా చింతల చెరువు సత్యన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వర్గధామం అభివృద్ధికి తమ వంతు సాయం ఎల్లప్పుడూ అందచేస్తామన్నారు. కమిటీ నాయకులు దేవకి సుబ్రహ్మణ్యం, ముత్యాల శ్రీను, వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, వాగిచర్ల వెంకటేశ్వర్లు, దోసపాటి మహేశ్వరరెడ్డి, బొగ్గరపు శ్రీనివాసులు, ముచ్చర్ల ధర్మరావు పాల్గొన్నారు. తొలుత చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డిని స్వర్గధామం అభివృద్ధి కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు.

పొగాకు గరిష్ట ధర కేజీ రూ.231



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

టంగుటూరు/మద్దిపూడి: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి సోమవారం పొందూరు క్లస్టర్ రైతులు 801 బేళ్లు తీసుకురాగా 713 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.231, కనిష్ట ధర రూ.220, సరాసరి ధర రూ.227.68 పలికిందని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. కొండపి పొగాకు వేలం కేంద్రానికి 783 బేళ్లు రాగా 697 బేళ్లు కొనుగోలయ్యాయని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. గరిష్ట ధర రూ.231, కనిష్ట ధర రూ.220, సరాసరి ధర రూ.229.32 పలికిందని వివరించారు.

జగనన్నది సంక్షేమ పాలన



ప్రచారంలో దద్దాల, నాయకులను సన్మానిస్తున్న పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు



మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డికి ప్రచార కరపత్రం అందచేస్తున్న దద్దాల మంజు భార్గవి, చైర్మన్ గఫార్

- సంక్షేమ పథకాలు అందాలంటే సీఎంగా జగనే ఉండాలి
- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ
- పామూరులో ఇన్‌చార్జ్ దద్దాల, చింతలచెరువు, బన్నీ ప్రచారం

పామూరు: పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, నియోజకవర్గ పరిశీలకుడు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు. పామూరులోని అంకాళమ్మవీధి, వడ్డెపాలెంలో సోమవారం రాత్రి ఇంటింటి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 58 నెలల పాలనలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో పాటు పలు పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లో రూ.2.74 లక్షల కోట్లు జమ చేసిన పేదల, మహిళా పక్షపాతిగా నిలిచారన్నారు. సంక్షేమ పథకాలన్నీ మహిళలకే ఇవ్వడం, నామినేటెడ్ పోస్టుల్లో సైతం మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. పేదలకు అండగా నిలిచిన జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు సీఎంగా చేసేందుకు వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారిని పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి, చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్.గయాజ్, మాదిరెడ్డి నారాయణరెడ్డి, ఓగూరి ఏడుకొండలు, షేక్.అబ్దుల్, యాటా రాఘవేంద్ర, ఇర్రి కృష్ణారెడ్డి, మునగల వెంకటరెడ్డి, కోటపాటి రవికుమార్‌రెడ్డి, చల్లా సుబ్బారావు, శ్యామల మాల్యాద్రిరెడ్డి, కొత్తూరి రవి, యం.మధు, సుబ్రహ్మణ్యం, షేక్.మీరావలి, పుట్లూరి యోగీశ్వరరెడ్డి, పుట్లూరి శివ, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి పలువురు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం జరిగిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని 16వ వార్డుల్లో కౌన్సిలర్ పులి శ్రీను విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందచేసినట్లు చెప్పారు. సచివాలయ వ్యవస్థతో సుమారు 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వెల్లడించారు. ప్రజల వద్దకే పరిపాలన తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, చింతం శ్రీను, చదలవాడ బాలగురవయ్య, లక్ష్మీ మోహన్, ఎస్‌కే ఖాజా, పండ్ల ఖాదర్, పెన్నా ఏడుకొండలు, నాగేంద్రారెడ్డి, మార్తల వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీ మోహన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్నతోనే ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. మండలంలోని వేములపాడు పంచాయతీలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటికి ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిందన్నారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, గాయంవారిపల్లి సర్పంచ్ గాయం రామక్రిష్టారెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఎస్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి, గృహ సారధుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైఎస్ ఎంపీపీ బెంజి, ఆర్యవైశ్య నాయకులు చెక్కా రాము, జిల్లా సేవాదళ కార్యదర్శి గుంటక రమణారెడ్డి, దేవయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



వేములపాడులో ఎన్నికల ప్రచారంలో నేతలు



డాక్టర్ సుగుణావతమ్మ, న్యాయవాది వాసులతో మాట్లాడుతున్న దద్దాల నారాయణ

కనిగిరి రూరల్: పట్టణంలోని పలువురు ప్రముఖులను డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సోమవారం కలిశారు. డాక్టర్ చొప్పరం సుగుణావతమ్మను కలిసి మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వేయించి తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించి, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని కోరారు. న్యాయవాది చొప్పరం వాసు, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, స్థానిక నాయకులున్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



చల్లగిరిగిల్లలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ

పామూరు: పామూరు అంకాళమ్మవీధి, వడ్డెపాలెంకు చెందిన 26 కుటుంబాల వారు సోమవారం రాత్రి స్థానిక అంకాళమ్మవీధిలో సర్పంచ్ అల్లూరి రాగమ్మ, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఓగూరి ఏడుకొండలు ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ వారికి పార్టీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన లక్కనబోయిన ప్రసాదు, కే.గోపాల్, అంజయ్య, మస్తాన్, జి. హజరత్, పి.పోతయ్య, పి.వెంగయ్య, నక్కా నారాయణ, ఏడుకొండలు, కే.తిరిపాలు, వెంకటయ్య పలువురు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సాఆర్‌సీపీ గెలుపుకు పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో పీడీసీసీబి చైర్మన్ వై.యం.ప్రసాదరెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్.గయాజ్, మాదిరెడ్డి నారాయణరెడ్డి, అబ్దుల్, యాటా రాఘవేంద్ర, ఇర్రి కృష్ణారెడ్డి, కె.రవికుమార్‌రెడ్డి, చల్లా సుబ్బారావు, శ్యామల మాల్యాద్రిరెడ్డి, పుట్లూరి యోగీశ్వరరెడ్డి, పుట్లూరి శివ, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, గాయకవాడ సుభాషిణి, పద్మ, పలువురు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: మండలంలోని చల్లగిరిగిల్ల పంచాయితీలో టీడీపీ, ఇతర పార్టీలకు చెందిన సుమారు 24 కుటుంబాలు సోమవారం రాత్రి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిని పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసీ తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీ గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో తాళ్లూరి బ్రహ్మయ్య, నాలి బ్రహ్మయ్య, వగేపురం ఆమోస్, బాలయ్య, పువ్వాడ కోటేశ్వరరావు, శానం నాగార్జున, తిరుపాలు, మల్లికార్జున, భాస్కర్, బాలకృష్ణా, గుంటూరి సుబ్బారావు, వెంకయ్య, బాలకృష్ణా, నుసుమ, చెన్నయ్యలతో పాటు మరికొందరు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం



ఉలవపాడులో వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

ఉలవపాడు: వైఎస్సార్ సీపీ మండల కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. మండల కేంద్రంలో ఉలవపాడులోని వైఎస్సార్ విగ్రహం ఎదురుగా ఉన్న రామబ్రహ్మయ్య కాంప్లెక్స్‌లోని పై భవనంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యాలయంలో అడుగుపెట్టారు. నూతనంగా నిర్మించిన ఈ భవనంలో పార్టీ కార్యకలాపాలు మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో జెడ్పీటీసీ చేవూరి అరుణ, పార్టీ మండల కన్వీనర్ పోతురాజు, జేసీఎస్ కన్వీనర్ ధనకోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ సయ్యద్‌ఫజుల్, పట్టణ కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించిన బుర్రా



బుర్రాను కలసి కృతజ్ఞతలు తెలిపిన కరేడు గ్రామ రైతులు

ఉలవపాడు: విద్యుత్ సమస్యను పరిష్కరించిన వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ కు కరేడు గ్రామరైతులు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే..గతంలో కరేడులో కూరగాయల రైతులు, ఆకుకూరల రైతులకు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ అందించేవారు. కూరగాయలు, ఆకుకూరలకు ఉదయాన్నే నీరు అవసరమని, ఉదయం 7 గంటలకు అందించాలని రైతులు బుర్రాను కోరారు. ఆయన విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ప్రస్తుతం సోలార్ విద్యుత్‌ను తయారుచేస్తున్నందున 7 గంటలకు అందించలేమని 8 గంటలకు అందించగలమని తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ అందించారు. సమస్య పరిష్కారం కావడంతో కరేడు గ్రామరైతులు కందుకూరు ఆయన కార్యాలయం వద్దకు వెళ్లి రైతుల సమస్య పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు. గ్రామ కన్వీనర్ దగ్గుమాటి సీతారెడ్డి, చిట్టా సుబ్బారెడ్డి, తాతాజీరెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి , శ్రీనివాసరెడ్డి, బ్రహ్మారెడ్డి, మహీధరరెడ్డి, కోటేశ్వరరావు, రామకృష్ణ, మాల్యాద్రి పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



మాట్లాడుతున్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డి

- రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ పరిశీలకుడు చింతలచెరువు సత్యనారాయణ

పామూరు: పార్టీ శ్రేణులంతా ఒక్కతాటిపై నిలిచి సైనికుల్లా పనిచేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ పరిశీలకుడు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు ఏమైనా ఉంటే పార్టీ దృష్టికి తేవాలన్నారు. ఎక్కడా విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని అందరూ గౌరవించాలన్నారు. వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేసిన వారందరికీ పార్టీ సముచిత స్థానం ఇస్తుందన్నారు. పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, వైఎస్సార్ సీపీ విజయదుంధుబి మోగించడం తథ్యమన్నారు. పార్టీ నాయకులు సమష్టిగా గ్రామాల్లోకి వెళ్లి సీఎంగా జగన్ అమలుచేసిన పథకాలు గుర్తుచేసి ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎవరైనా పార్టీ విధానాలను ధిక్కరిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైస్ ఎంపీపీ షేక్.రషీద్, గంధం యేసురత్నం, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, సింగిల్‌విండో డైరెక్టర్ చెనికల శ్రీను, మెడబలిమి గురవయ్య, బారాషరీఫ్, ఎలికా అచ్చయ్య, ఎంపీటీ నాయబ, శ్రీరాం శ్రీనివాసులు, నాగేశ్వరరెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, పోలు గురవారెడ్డి, పోలు సుధాకర్ రెడ్డి, కుందురు మాల్యాద్రిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



బుర్రాను కలిసిన నూర్‌బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాజీ

ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయండి

కందుకూరు: వైఎస్సార్ సీపీ కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను సోమవారం స్థానిక కార్యాలయంలో వివిధ వర్గాలకు చెందిన నాయకులు కలిసి తమ మద్దతు తెలియజేశారు. పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బుర్రాను గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామంటూ భరోసానిచ్చారు. వీరిలో కందుకూరు మండలం దొండపాడు గ్రామ నాయకులు, లింగసముద్రం మండల పెదపవని, అంగిరేకులపాడు, ఉలవపాడు, గుడ్లూరు, వలేటివారిపాలెం మండలాల నుంచి కరేడు గ్రామ రైతులు, వీరేపల్లి, చిన లాటరపి గ్రామస్తులు, అయ్యవారిపల్లి సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు, ఆవుల మాల్యాద్రి బుర్రాకు తమ మద్దతు తెలిపారు. పట్టణంలోని 16వ వార్డుకు చెందిన ముస్లిం యువకులు ఆదిల్, రియాజ్, హబీబుల్లా, సమి, ఇస్సాక్, దస్తగిరి, ఖలీల్, ఇమ్రాన్, ఖాదర్, సుల్తాన్, అబ్దుల్లా, రసూల్, బుజ్జా, ఆప్సల్, మహబూబ్‌బాషా, సుల్తాన్‌బాషా, రబ్బాని, ఖాసిం, బాదుల్లా, గఫార్, మాధవ, చిట్టిబాబు, సందానిభాష, ఇంతియాజ్, ముబారక్ తదితరులున్నారు.



బుర్రాకు మద్దతు తెలిపిన ముస్లిం యువకులు

ఈ సందర్భంగా బుర్రా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో వివరించి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా రాష్ట్ర నూర్‌బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎస్ బాజీ సోమవారం స్థానిక కార్యాలయంలో బుర్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో నూర్‌బాషా ముస్లింల మద్దతు వైఎస్సార్ సీపీకే ఉంటుందని, పార్టీ విజయం కోసం తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

బుర్రా కుటుంబం ముమ్మర ప్రచారం



బుర్రా కుటుంబానికి స్వాగతం పలుకుతున్న సుల్తాన్‌మొహిద్దీన్‌నగర్ వాసులు

- పట్టణంలోని సుల్తాన్‌మొహిద్దీన్ నగర్‌లో జోరుగా ఇంటింటి ప్రచారం

కందుకూరు: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. తనతో పాటు సతీమణి లక్ష్మీ, కుమారుడు వెంకటసాయితో కలిసి పట్టణంలో విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా సోమవారం రాత్రి పట్టణంలోని 21వ వార్డు సుల్తాన్‌మొహిద్దీన్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రా కుటుంబ సభ్యులకు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను అన్ని విధాల ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన ఇలాగే కొనసాగాలంటే తిరిగి జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అటు అభివృద్ధి, ఇటు సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. మహిళ సంక్షేమానికి ఆసరా, చేయూత వంటి పథకాలను అమలు చేసి ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. తనను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే కందుకూరు పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫి, సచివాలయ కన్వీనర్లు షేక్ అల్లాభక్షు, కరేటి సుబ్బారావు, తల్లపనేని బ్రహ్మయ్య, అయూబ్‌ఖాన్ పఠాన్, షేక్ మస్తాన్‌వలి, మొగల్‌షరీఫ్‌బేగ్, మాజీ కౌన్సిలర్ కరిమూన్, రేణమాల అయ్యన్న, డీసీహెచ్ మాలకొండయ్య, గణేశం గంగిరెడ్డి, ఇజ్రాయేల్, రావినూతల రాజు, బక్కమంతుల రామయ్య, చనమాల కోటేశ్వరరావు, షేక్ రహీం, మస్తాన్, తలారి ప్రసన్నకుమారి, కామాక్షి నాయుడు, బిరుదుల సంధ్యారాణి, బికారి, పివి రమణయ్యయాదవ్, గేరా జయపాల్, గేరా జయపాల్, సూరపోగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా కుమారుడు వెంకటసాయి

వరికూటి కోటమ్మకు ఘన నివాళి



వరికూటి కోటమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

- మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్
- కారుమంచిలో మెగా వైద్య శిబిరం నిర్వహణ

టంగుటూరు: వరికూటి కోటమ్మ సేవాభావం గొప్పదని, ఆమెతో అనుబంధం మరువలేనిదని మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. సోమవారం కారుమంచి గ్రామంలో వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు తండ్రి మాలకొండయ్య, కోటమ్మ జ్ఞాపకార్థం, వరికూటి కోటమ్మ సంవత్సరీకం సందర్భంగా వరికూటి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. సంతాప సభలో కోటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ.. తమ తల్లి చనిపోయినప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కారుమంచి గ్రామానికి వచ్చి ధైర్యం చెప్పారన్నారు. నియోజకవర్గంలో తనను ఆదరించినట్లుగానే మంత్రి సురేష్ అన్నకు అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ శ్రేణులను కోరారు. కొండపి నియోజవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసి సీఎం జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని కోరారు.

వైద్య శిబిరంలో 275 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని అమ్మా మల్టీస్పెషాలిటీ ఐ ఆస్పత్రి డాక్టర్ వరికూటి అమృతపాణి పేర్కొన్నారు. డాక్టర్ వరికూటి అమర్‌నాథ్, వరికూటి అంబేడ్కర్, వరికూటి వెంకట రమణ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘ అధ్యక్షుడు ఆనం సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర పార్టీ సహాయక కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉప్పలపాటి సత్యనారాయణరాజు, సింగరాయకొండ పార్టీ మండల అధ్యక్షులు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.